# యువకుడి దారుణ హత్య

సూర్య వేములవాడ





(వివరాలు 2లో)

కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 13 ఫిబ్రవరి 2024 10పేజీలు



## కేసీఆర్ సర్కార్‌పై మేం కొట్లాడితే..

# కాంగ్రెస్‌కు అధికారమిచ్చారు

సూర్య వేములవాడ

- భారాస పాలనలో 812 టీఎంసీల నీటిని సీమకు దోచిపెట్టారు
- దేవుడిని మొక్కని వాళ్లు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓటేయండి
- ప్రజలు ఛీత్కరించిన బీఆర్ఎస్‌తో బీజేపీ ఉండదు
- ప్రజాహిత యాత్రలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ బండి సంజయ్ కుమార్

2లో

## మండలంలో..

# దొంగల హల్‌చల్

సూర్య కోనరావుపేట

- వరుస చోరీలతో బెంబేలెత్తిస్తున్న దొంగలు
- తాళం వేసిన ఇండ్లే టార్గెట్
- పోలీసులకు సవాలుగా మారుతున్న వరుస చోరీలు
- భయాందోళనలో మండల ప్రజలు
- సీసీ కెమెరాకు చిక్కిన దొంగల ముఠా

2లో





## మానసిక వికలాంగుల పిల్లల అభివృద్ధికి

# తగిన సహాయ సహకారాలను అందిస్తా

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య తిమ్మాపూర్



మానసిక వికలాంగ పిల్లల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలను అందిస్తానని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సోమవారం తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డికాలనీలోని కరీంనగర్ జిల్లా స్వతంత్ర సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల, వృత్తి శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో మొదటగా పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థులందరిని అప్యాయంగా పలకరిస్తూ, వారి ఆరోగ్య పరిస్థితి, చెబుతున్న పాఠాలను మరియు వసతి గృహ పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, మనిషిలో అవిటితనం (మిగతా 2లో)



## రెసిడెన్షియల్ స్కూల్, హాస్టల్ విద్యార్థులు

# అధైర్య పడకుండా ప్రోత్సహించాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష

### - ప్రతీ మంగళవారం స్పెషల్ ఆఫీసర్లు విజిట్ చేయాలి

సూర్య జగిత్యాల ప్రతినిధి

వెల్ఫేర్ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ లలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు అధైర్య పడకుండా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి అనంతరం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, స్పెషల్ ఆఫీసర్స్ లతో జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్ళ నిర్వహణపై కలెక్టర్ అదనపు కలెక్టర్ దివాకరతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెల్ఫేర్ హాస్టళ్ళను, రెసిడెన్షియల్ స్కూళ్ళ వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేసామని, కానీ కొంతమంది ఆఫీసర్లు మాత్రమే తమకు రిపోర్ట్ ఇస్తున్నారని, (మిగతా 2లో)



# తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ తో జేఎన్టీయూ ఒప్పందం

**సూర్య, సెంటినరీ కాలనీ**

మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) సహకారంతో ఎస్ఏపి ఎడ్యునెట్ తో సోమవారం చారిత్రాత్మక ఒప్పందం చేసుకుంది. టాస్క్ సి.ఈ.ఓ శ్రీకాంత్ సింహ సమక్షంలో మంథని కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి, ఎస్.ఏ.పి డైరెక్టర్ ఆశిష్ అరోరా విద్యార్థుల కరతాళ ధ్వనుల మధ్య ఎంఓయు లపై సంతకాలు చేసి ఒప్పందాలను మార్చుకున్నారు. ఇట్టి ఒప్పందం 31 మార్చి 2027 వరకు ఉంటుంది. కళాశాలలో చదివే విద్యార్థులకు ఒప్పందం క్రింద ఉద్యోగాలపై శిక్షణ ఇవ్వడం, ఉద్యోగాలను కల్పించే ఎంటర్ ప్రైనీయర్స్ గా తయారు చేయడమే లక్ష్యంగా ఎస్ఏపీ పని చేస్తుంది. తెలంగాణ వ్యాప్తంగా 15 కేంద్రాలను ఎంపిక చేయగా ఇందులో మంథని ఇంజనీరింగ్ కళాశాల ఒకటి కావడం గమనార్హం. సెమినార్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాంత్ సింహ, ఎస్ఏపీ విభాగ అధిపతి సాగరిక బోస్ లు మాట్లాడుతూ దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న సంస్థ ఎస్ఏపిఅన్నారు. మారుమూల ప్రాంతమైన మంథని ఇంజనీరింగ్ కళాశాలతో



ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. ఉద్యోగాలు పొందడం కన్నా ఉద్యోగాలు కల్పించే స్థాయికి విద్యార్థులను తీసుకెళ్లడమే శిక్షణ ధ్యేయమన్నారు. ఉద్యోగాలు దక్కించుకునేందుకు కావలసిన స్కిల్స్ నేర్పుతూనే మరోవైపు ఉద్యోగాలు ఇచ్చే ఎంటర్ప్రేన్యూర్స్ గా తయారు చేయడమే లక్ష్యంగా ఎస్ఏపి శిక్షణ ఇస్తుందన్నారు. పేద విద్యార్థులను ప్రోత్సహించాలనే సబ్జెక్టుతోనే ప్రభుత్వ ఆదేశాల మేరకు మారుమూల ప్రాంతంలోని మంథని ఇంజనీరింగ్ కళాశాలను ఎంపిక చేసుకున్నామన్నారు. ఇలాంటి శిక్షణ బయట పొందాలంటే వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుందని, మంథని ఇంజనీరింగ్ విద్యార్థులు ఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగా శిక్షణ పొందవచ్చు అని అన్నారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు కళాశాలలో ప్రత్యేకమైన ల్యాబ్ ఏర్పాటు జరుగుతుందన్నారు. తాసిల్ పొందిన శిక్షకులతోనే ఆఫ్లైన్, ఆన్లైన్ ద్వారా శిక్షణ ఇస్తారన్నారు. మిషన్ లెర్నింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సైబర్ సెక్యూరిటీ, ఎంటర్ప్రైజెస్ రిసోర్స్ ప్లానింగ్, ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ కోర్సులపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ద్వితీయ సంవత్సర విద్యార్థులకు టెక్నికల్ ట్రైనింగ్ 80 గంటలు, కేస్ స్టడీ 10 గంటలు, తృతీయ సంవత్సర విద్యార్థులకు 80,20 ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ 20 గంటలు, ఫైనల్ ఇయర్ విద్యార్థులకు 40,60, 20 గంటలు శిక్షణ ఇస్తామన్నారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ఏకాగ్రతతో శిక్షణ పొందాలని, లాజికల్ గా ఆలోచిస్తూ ముందుకు సాగాలన్నారు. రెండు సంస్థలు చేసుకున్న ఒప్పందం భవిష్యత్తులో విజయవంతం అయ్యేలా ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో కళాశాల విభాగాలధిపతులు ఆర్.దుర్గారావు (ఈఈఈ), రామ్ నరేష్ (సి.ఎ స్.ఈ), ఆఫీస్ సూపరిండెంట్ రవికుమార్, టాస్క్ రిలేషన్షిప్ మేనేజర్ గంగా ప్రసాద్, ఎస్ఏపీ ప్రోగ్రాం మేనేజర్ ప్రదీప్ రెడ్డి, ఎడ్యునెట్ ప్రతినిధులు రవీందర్ బీదన్, షేక్ వహాబ్, ప్లేస్మెంట్స్ సెల్ ఇంచార్జ్ కావ్య విద్యార్థులు పాల్గొన్నారు.



## 'ఖని' లో నల్ల బ్యాడ్జీలు ధరించి వైద్యుల నిరసన

**సూర్య-గోదావరిఖని:**

కామారెడ్డి జిల్లా ఆసుపత్రిలోని ఐసీయూలో చికిత్స పొందుతున్న ఓ రోగిని ఎలుక కరిచి గాయమైన ఘటనకు ఆ ఆసుపత్రి వైద్యులను బాధ్యులుగా చేస్తూ సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ సోమవారం ఇక్కడి మెడికల్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజు మాట్లాడుతూ కామారెడ్డి ఆసుపత్రిలో ఇద్దరు వైద్యులు మాత్రమే వైద్య సేవలు అందించడం జరుగుతుందని, రోగిని ఎలుకలు కొరికితే దానికి వైద్యులను బాధ్యులు చేయడం సరికాదని అన్నారు. శానిటేషన్ విభాగానికి సంబంధించిన వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉండగా ఆ ఘటనకు వైద్యులను బాధ్యులను చేయడం పట్ల డాక్టర్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మెడికల్ కళాశాల, వైద్యశాలకు సంబంధించిన వివిధ డిపార్ట్మెంట్ లలో సైతం పూర్తిస్థాయిలో డాక్టర్లు లేరని, కొన్ని డిపార్ట్మెంట్ లలో అయితే అసలే డాక్టర్లు లేరని, ఇటువంటి పరిస్థితుల్లో ఉన్న వైద్యులపై అధిక పని ఒత్తిడి పడుతుందని అన్నారు. శానిటేషన్, ఇన్ఫ్రా స్ట్రక్చర్ కు సంబంధించిన అంశాలను వైద్యులకు ముడి పెట్టకూడదని, అప్పుడే తాము వైద్య విద్యార్థులకు పూర్తిస్థాయిలో విద్యాబోధన అందించడంతోపాటు, రోగులకు సేవ చేసే అవకాశం ఉంటుందని చెప్పుకొచ్చారు. కామారెడ్డి జిల్లా ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్యులు కావ్య, వసంత్ కుమార్ పై వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా ఈ నిరసన కార్యక్రమంలో వైద్యులు ఫరీద్, శిరీష, గోపి, రవివర్మ, స్వామి, అనూష తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర కు ఏర్పాట్లు...

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని తుర్కలమద్దికుంట గ్రామంలోని పెద్ద గుట్ట వద్ద నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర కు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు . ఈ సందర్భంగా ఫిబ్రవరి 21 నుండి 24 వరకు జాతర నిర్వహిస్తున్నట్లు జాతర కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు కమిటీ అధ్యక్షులు, వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శనం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ముత్యాల వెంకటస్వామి, కోశాధికారి కనకట్ల హనుమంతు, ఉపాధ్యక్షులు సందనవేన తిరుపతి, బ్రాహ్మణపల్లి లక్ష్మీ నరసయ్య, సహాయ కార్యదర్శి దాడి నరసయ్య, ప్రచార కార్యదర్శి చిట్టేటి రాజిరెడ్డి, చిల్లోజు రాజేశం, కార్యవర్గ సభ్యులు అక్క పెల్లి సారయ్య, ఈదునూరి భూమయ్య , వార్డు సభ్యులు చంద్రయ్య, తిరుపతి గ్రామ పెద్దలు సంపత్ రెడ్డి , కొండ భూమయ్య, మామిడి లక్ష్మయ్య , ముక్కెర లక్ష్మయ్య, స్వామి, మొండయ్య , ఐలయ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ పట్టాను రద్దుచేసి నిరుపేదలకు పంచాలని తహసిల్దార్ కు వినతి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిళ్ళ గ్రామ శివారులోని సర్వేనెంబర్ 805లో కొందరు గ్రామస్తులు అక్రమంగా ప్రభుత్వ భూమిని పట్టా చేసుకున్నారని, దానిని వెంటనే రద్దుచేసి గ్రామంలోని నిరుపేదల ఇళ్ల స్థలాలకు పంచి పెట్టాలని పందిళ్ళ గ్రామస్తులు కాల్వ శ్రీరాంపూర్ తాహాసిల్దార్ జాహేద్ పాషాకు సోమవారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలో ఎంతోమంది ఎస్సీ, ఎస్టీ, బీసీ కులస్తులు ఇండ్ల స్థలాలు లేక ఇల్లు కట్టుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అక్రమంగా పట్టా చేసుకున్న ప్రభుత్వ భూమి పట్టా రద్దుచేసి ,నిరుపేదల ఇళ్ల స్థలాలకు పంచి పెట్టాలని తహసిల్దారును కోరారు. తాహాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన వారిలో చిలుముల రామస్వామి, చిలుముల మొగిలి, చిలుముల భూమయ్య, నూనె రాజయ్య, చిలుముల సదయ్య, చిలుముల పైడయ్య ,తుండ్ల మురళి, తూండ్ల లక్ష్మయ్య ,ఎండి అబ్దుల్లా, నాగేలి రాజయ్య, సంతోష, రజిత, రాజేష్, రాజేశం ,రమేష్, పుష్పలత తదితరులున్నారు.

## చలో అయోధ్యకు తరలి వెళ్లిన నాయకులు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఛలో అయోధ్య కార్యక్రమంలో భాగంగా సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని ఆయా గ్రామాల నుంచి బిజెపి ఆధ్వర్యంలో 25 మంది అయోధ్య రామ దర్శనానికి అయోధ్య కు ప్రత్యేక రైలులో తరలి వెళ్లారు. శ్రీరాంపూర్ లోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వరకు జైశ్రీరామ్ నినాదాలతో ర్యాలీ నిర్వహించి, రామగుండం రైల్వే స్టేషన్ కు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్, తోట శ్రీధర్, పోగులశ్రీనివాస్, ఆకాష్ ,చిర్లంచ తిరుపతి, సముద్రాల శ్రీనివాస్, కృష్ణ, గోపగోని రమేష్ ,కుమార్, తాతసది, రాజేష్, దిలీప్ తదితర బిజెపి నాయకులు ఉన్నారు.

## పేదలకు ఫుడ్ ప్యాకెట్స్ పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ రాంనగర్ లో సోమవారం భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి వారి బ్రదర్ వెంకటేశం మనవడు ధార్విక్ మొదటి పుట్టినరోజు సందర్భంగా స్వామి వారి మనవడు చేతుల మీదుగా పేదలకు 20 మందికి బిర్యానీ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. తమ మనవడు పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు ఒక పూట అన్నం పెట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ధార్విక్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆశీర్వదించారు.



# సూర్య పెద్దపల్లి

## గురుకులంలో బాలిక మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-బి.ఎస్.పి మంథని నియోజకవర్గ ఇంచార్జి జనగామ రవికుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సూర్యాపేట రూరల్ మండలం ఇమాంపేట సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని దగ్గుపాటి వైష్ణవి హాస్టల్ గదిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, హాస్టల్ వార్డెన్ సస్పెండ్ చేయాలని బి ఎస్ పి మంథని నియోజకవర్గ ఇంచార్జి జనగామ రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున కళాశాల ప్రాంగణంలో జరిగిన ఫేర్ వెల్ పార్టీలో ఉత్సాహంగా పాల్గొన్న వైష్ణవి పార్టీ విశేషాలను వీడియో కాల్ ద్వారా తల్లితో సంతోషంగా చెప్పిందని, ఏం జరిగిందో ఏమో కానీ రాత్రి 9:30 ప్రాంతంలో విద్యార్థులంతా బయట కూర్చుని కూల్ డ్రింక్ తాగుతున్న సమయంలో రూముకు వెళ్ళిన వైష్ణవి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నదని తెలిపారు. వైష్ణవి ఆరోగ్యం బాగాలేదని ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని కాలేజ్ సిబ్బంది సమాచారం ఇవ్వడంతో సూర్యాపేట పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో నివాసం ఉండే వైష్ణవి తల్లిదండ్రులు వచ్చేలోపే కళాశాల సిబ్బంది వెళ్లిపోయారని, తమ కూతురు మరణం పై అనుమానాలు ఉన్నాయని ,తమ కూతురుని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని వైష్ణవి తల్లిదండ్రులు ఆరోపించారని తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని, ఇటీవల కాలంలో సంక్షేమ హాస్టల్లో ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని, స్థానికంగా హాస్టల్ వార్డెన్లు ఉండకపోవడం నిర్వహణ లోపం వలన ఈ ఘటన జరుగుతున్నట్లు తెలుస్తున్నదని అన్నారు. ఈ ఘటనకు సంబంధించిన వారిపై వెంటనే పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



8వ కాలనీలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించారు. మార్కండేయ మహర్షి చిత్రపటానికి ముందుగా పూలమాలలు వేసి ఘనంగా పూజలు నిర్వహించారు. పూజారి మిట్టపల్లి రాయమల్లు శాస్త్రోక్తంగా పూజలు చేస్తారు. ఈ సందర్భంగా అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ మార్కండేయ మహర్షి సంస్కృతిని, పద్మశాలీల కులదైవమైన శ్రీ భక్త మార్కండేయ మహా ఋషి జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దేవనపల్లి చక్రపాణి, ప్రధాన కార్యదర్శి సాంబారి రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్మ శ్రీనివాస్, దుబ్బ కుమారస్వామి, చిందం రాజేందర్, దువ్వ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

**- తహసిల్దార్ జాహెద్ పాషా.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



గ్రామస్తులు తమ చుట్టూ ఉన్న పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్, గంగారం గ్రామ ప్రత్యేక అధికారి ఎండి జాహెద్ పాషా అన్నారు. సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 15 వరకు నిర్వహించే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని దగ్గరుండి నిర్వర్తిస్తున్నారు. తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని, తద్వారా ఆర్థిక బలోపేతం కావడానికి దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామములో తిరిగి వీధులను శుభ్రపరచి, మురికి కాలువలను శుభ్రం చేయించారు. మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సిబ్బందికి సూచించారు. గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత పై సలహాలు, సూచనలు చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ప్రజలకు సూచించారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కదురు మానస సతీష్,పంచాయతీ కార్యదర్శి మామిడి రమేష్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### నాడు పాలమూరు ప్రాజెక్టులపై వివక్ష

# నేడు కృష్ణ బేసిన్ కు రైతులకు పిలుపా కేసీఆర్?.

## - కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం -కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షుడు పాశం రాజేందర్ రెడ్డి

**సూర్య. ఇల్లంతకుంట**

తెలంగాణలో గత పదేళ్లుగా అధికారం లో కేసీఆర్ వుండి పాలమూరు జిల్లా ప్రాజెక్టులపై వివక్ష చూపించి అధికారం పోగానే నల్గొండ కృష్ణ బేసిన్ రైతులు తరలిరావాలని పిలుపు నివ్వడం సిగ్గుచేటని జిల్లా కిసాన్ సేల్ అధ్యక్షులు పాశం రాజేందర్ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మండల కిసాన్ సేల్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన 60 రోజులలోపే కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతల ప్రాజెక్టు కు జి ఓ నంబర్ 14 ద్వారా 2945 కోట్లు విడుదల చేసి సుమారు 3 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే కార్యకార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.గతబి ఆర్ ఎస్ పార్టీ కేసీఆర్ ప్రభుత్వం



పదేళ్ళ పాలనలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు సాగునీటి రంగాల అభ్యున్నతికి తిలోదకాలిచ్చి, పది సం.రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఉమ్మడి జిల్లాకు చెందిన నెట్టెంపాడు, కల్వకుర్తి, బీమా, కోయిల్ సాగర్ ప్రాజెక్టులు 90% శాతం పూర్తిచేసిన 10% పనులకు 10 ఏండ్లు ప్రాజెక్టులకు నయా పెసా ఇవ్వకుండా ఒక ఎకరాకు సాగునీరు ఇవ్వకుండా పట్టించుకోకుండా,నేడు 13న నల్గొండలో కృష్ణ బేసిన్ లో ఉండే రైతులకు తరలిరావాలని పిలుపు ఇవ్వడం సిగ్గుచేటున్నారు. క్రిష్ణ నది పరివాహక ప్రాంతం తెలంగాణా పరిధిలో 68% గా ఉంది, అదే ఆంధ్ర ప్రాంతం లో కేవలం 32% గా ఉంది, తెలంగాణ లో ఉన్న భూములను కోసుకుంటు ఆంధ్ర లో ప్రవేశిస్తుంది.క్రిష్ణ నదిలో తెలంగాణ 484 టీఎంసీ నీటి వాటా హక్కు కలిగి ఉంది. 2015 న కేసిఆర్, నీటిపారుదల శాఖ మాజీ మంత్రి టీ. హరీష్ రావు,సిడబ్ల్యూసి ముందు తెలంగాణ వాటాగా 299 టీఎంసీ లను ఒప్పుకున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు.ఆంధ్ర ప్రభుత్వం నీరు తీసుకెళ్తుంటే కూడా కేసిఆర్ ప్రభుత్వం పట్టించుకోకుండా తెలంగాణకు అన్యాయం చేసి ఇప్పుడు తప్పును కప్పిపుచ్చుకునేందుకే ఈ డ్రామాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జమాల్, పసుల కేశవ్,నంది కొండా రాజేందర్ రెడ్డి,వడ్డే కోటేశ్వర్, లవ రెడ్డి, తిరుపతి రెడ్డి, దామోదర్ రెడ్డి, మచ్చ రాజేశం, మామిడి నరేష్, ఎల్లయ్య, గజందర్ రెడ్డి, జెట్టి మల్లేశం పాల్గొన్నారు.

## శ్రీ భక్త మార్కండేయ జయంతోత్సవ శోభాయాత్ర

**సూర్య సిరిసిల్ల టౌన్**



పద్మశాలీల ఆరోగ్య దైవం శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి జయంతి వేడు కలను సిరిసిల్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు నేటి ఉదయం నుంచి సాయంత్రం వరకు వేదమూర్తుల బ్రాహ్మణోత్తముల సమక్షంలో వేడుకలు వైభవంగా చేపట్టారు.శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. మార్కండేయ దేవాలయ ఆవరణలో నేటి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు హోమము యజ్ఞము నిర్వహించారు. సాయంత్రం మార్కండేయ స్వామి శోభాయాత్ర నేత్ర పర్వంగ సాగింది.శివ భక్త మార్కండేయ స్వామి చిత్రపటాన్ని,విగ్రహాన్ని పురవీధుల గుండా ఊరేగిస్తూ యాత్రను సాగించారు.మార్కండేయ దేవాలయం నుండి ప్రారంభమైన ఈ శోభాయాత్ర గాంధీ చౌక్ అంబేద్కర్ నేతన్న చౌరస్తా మీదుగా పెద్ద బజార్ నుండి తిరిగి దేవాలయానికి చేరుకుంది.మరోవైపు ఈ శోభాయాత్రలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మగ్గంపై వస్త్రాన్ని నేసి ఆ స్వామివారికి సమర్పించారు.శోభాయాత్ర ఆధ్యాంతం భక్తి శ్రద్దల మధ్య సాగగా చిన్నారుల నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. మార్కండేయ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్, మాజీ టెక్స్టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు ప్రవీణ్ మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి,పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ,పట్టణ ప్రముఖులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## తడగొండలో శ్రీ మార్కండేయ జయంతి వేడుకలు.

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో శ్రీ మార్కండేయ జయంతి సందర్భంగా దత్త సాయి ఆలయంలో శ్రీ మార్కండేయ మహర్షి జయంతి వెడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేముల అశోక్, దూస వెంకటేశం ,దుస నారాయణ, దుసా రాజేశం, మచ్చ తిరుపతి, మల్లేశం, సదానందం, మధు, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ నూతన ఎస్సైగా ఆర్ ఉమాసాగర్ బాధ్యతలు చేపట్టారు

**సూర్య ఎండపల్లి**



వెల్గటూర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా ఆర్. ఉమాసాగర్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.మండలం లో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర .నేరాలను అదుపులో ఉంచడానికి, తన వంతు కృషి చేస్తానని . ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పోలీసు సిబ్బంది నూతన ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులలో సామర్థ్యాలు పెంపొందించాలి

**సూర్య,రాయికల్**



మండలంలోని భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో సోమవారం పాఠశాల సముదాయ సమావేశాన్ని జిల్లా సెక్టోరియల్ అధికారి కొక్కు రాజేష్ సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన పాఠ్య ప్రణాళికలను,అభ్యాస దీపికలను ఉపాధ్యాయులు సక్రమంగా ఉపయోగించుకొని విద్యార్థులలో స్థాయికి తగిన అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేలా కృషి చేయాలన్నారు.రేపటి తరాన్ని నిర్మించే జాతి నిర్మాతలు ఉపాధ్యాయులు అని,వారు తమ వృత్తి పట్ల నిబద్ధత కలిగి ఉండి,విద్యార్థుల భావి జీవితానికి బాటలు వేయాలని అన్నారు.ప్రణాళికా బద్ధంగా బోధిస్తే ఆశించిన ఫలితాల సాధన సులభమే అని,విద్యార్థుల మనసుపై చెరగని ముద్ర వేసేలా పాఠ్యాంశాలు బోధించాలని అన్నారు. ప్రాథమిక స్థాయి విద్యార్థి జీవితానికి పునాది వంటిదని, ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులు విద్యార్థి జీవిత నిర్మాతలని, వారిపై గురుతర బాధ్యత ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయురాలు రమణి,రిసోర్స్ పర్సన్ లు రాపర్తి శ్రీధర్,మాచర్ల మహేష్,సీఆర్పీ రాజేష్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ భవన నిర్మాణంలో నాణ్యత లోపం.

### - బిజెపి ఫ్లోర్ లీడర్ విమర్శ.

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణ మున్సిపల్ బిజెపి ఫ్లోర్ లీడర్ ఎనిమిదవ వార్డ్ కౌన్సిలర్ కల్లెడ సునీత ఆధ్వర్యంలో రాయికల్ మున్సిపల్ నూతన భవనాన్ని నాణ్యతా ప్రమాణాలను పరిశీలించడం జరిగింది.ఇట్టి నిర్మాణంలో నాణ్యత లోపం ఉట్టిపడుతుందని,నిర్మాణంలో వాడే కంకర, సిమెంట్ అలాగే వేసిన స్లాబుకు క్యూరింగ్ కూడా చేయడం లేదని, దీంతో భవన నిర్మాణం చేసిన తర్వాత తరాలుగా ఉండే ఈ నిర్మాణం అతి తొందరగానే శిథిలమయ్యేటువంటి అవకాశం ఉందని,నాణ్యత ప్రమాణాలను పాటించని కాంట్రాక్టర్ పై తగు చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.అధికారుల పర్యవేక్షణలోపించి ఇష్టానుసారంగా నిర్మాణం చేపడుతున్న భవనాన్ని పరిశీలించేటువంటి నాథుడే లేదని,ఇది ప్రజల సొమ్ముతో నిర్మాణం చేయబడుతున్నటువంటి మున్సిపల్ భవనం,రాయికల్ పట్టణ ప్రజల యొక్క ఆకాంక్ష,ఇలా నాణ్యత లేకుండా ఉండడం అధికారులు దీన్ని పట్టించుకోకపోవడం బాధ కలిగిస్తుందని,వెంటనే నాణ్యతను పాటించాలని, లేనియెడల కాంట్రాక్టర్ పై చర్య తీసుకొని లైసెన్స్ రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.ఇట్టి నిర్మాణంపై రెండు రోజుల్లో కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరుగుతుంది అని,కాంట్రాక్టర్లు కమిషన్లకు కక్కుర్తి పడకుండా అధికారులు, పాలకులు పనులలో నాణ్యత పాటించే విధంగా, దాని కాలపరిమితి పెంచేలా చూడాలని కోరడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి,దళిత మోర్చా అధ్యక్షులు బన్న సంజీవ్,బీసీ సెల్ అధ్యక్షులు ఆశన్న,పట్టణ కార్యదర్శి సామర్ల సతీష్,ఐటీ సెల్ కన్వీనర్ కిషోర్,బూత్ అధ్యక్షులు లక్ష్మీకాంతం, ఎల్లా గౌడ్, రవి, బీజేవైఎం నాయకులు గోపి తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ రక్షణకు కరాటే ఎంతగానో ఉపయోగ పడుతుంది

### - సీఐ ప్రకాష్ గౌడ్

**సూర్య, చొప్పదండి**



స్వీయ రక్షణకు కరాటే ఎంతగానో ఉపయోగ పడుతుందని చొప్పదండి సీఐ రాచకొండ ప్రకాష్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా షోటకాన్ కరాటే ఛాంపియన్ షిప్ 2024 టోర్నమెంట్ నల్గొండ జిల్లాలో జరగగా చొప్పదండి పట్టణంలోని లైటిల్స్ ఐలాండ్ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు.ఈ పోటీలలో 3 గోల్డ్ మెడల్స్,3 సిల్వర్ మెడల్స్,3 బ్రాంజ్ మెడల్స్,3 బ్లాక్ మెడల్స్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను సీఐ ప్రకాష్ గౌడ్ అభినందించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కరాటే శిక్షణతో మానసిక స్థైర్యం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లైటిల్స్ ఐలాండ్ కరస్పాండెంట్ కె. రవికుమార్,కరాటే మాస్టర్ సుంకె రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అవార్డులకు మహిళల నుండి దరఖాస్తుల ఆహ్వానం

### - జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి,8న పురస్కరించుకుని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అవార్డులకు నామినేషన్లు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా ఈ ఏడాది కూడా రాష్ట్రస్థాయి అవార్డుల ఎంపికకు నామినేషన్లు స్వీకరించ నున్నట్లు ఆమె తెలిపారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ఔత్సాహికుల్కెన మహిళలు దరఖాస్తులను ఈ నెల 17 సాయంత్రం 5 గంటల్లోగా జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, ఇం.నెం.9%--1--%131, బాలరక్ష భవన్, భగత్నగర్ నందు సమర్పించాలని కోరారు. అన్ని పని దినాల్లో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటలకు వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు.

## వేతనాల కోసం మున్సిపల్ కార్మికుల ధర్నా

**సూర్య, హుజురాబాద్**



గత మూడు నెలలుగా వేతనాలు రావడం లేదని, కుటుంబ పరిస్థి తులు ఇబ్బందిగా మారా యని ఆరోపిస్తూ సోమవారం మున్సిపల్ కార్మికులు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వేతనంతో జీవించే తమకు మూడు నెలలుగా వేతనాలు రాకపోతే ఎంతో కష్టమని అన్నారు. వెంటనే తమకు వేతనాలు అందజేయాలని వారు కోరారు. కార్మికుల సమ్మె విషయం తెలుసుకున్న కమిషనర్ సమ్మయ్య, చైర్ పర్సన్ రాధిక వచ్చి వారితో మాట్లాడారు. రెండు రోజుల్లో వేతనాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలపడంతో సమ్మె విరమించారు. ఈ కార్యక్రమలో కార్మిక సంఘ అద్యక్షులు ఎండీ. అజ్జు, ఉపాధ్యక్షులు సరోజన, సమ్మక్క, క్రాంతి కుమార్, మొగిలి, కోశాధికారి రాజేశ్వరి, కార్మికులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విశ్వనాధ్ ఎంపిక

**సూర్య, హుజురాబాద్ రూరల్**



రాష్ట్రస్థాయి ఇన్స్ స్పైర్ పోటీలకు హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలోని ఏకశిలలో 9వ తరగతి చదువుతున్న విశ్వనాథ్ అనే విద్యార్థి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సిహెచ్ దినేష్ రెడ్డి తెలిపారు. జనవరి చివరి వారంలో ఆన్ లైన్ లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో విద్యార్థి పాల్గొన్నాడనీ, ఆటోమేటిక్ సీడ్ డ్రయర్ అనే ప్రాజెక్టును తయారు చేశారు. అకాల వర్షాల వల్ల విత్తనాలను సంరక్షించుకునేందుకు ఈ ప్రాజెక్టు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. దీన్ని పరిశీలించిన నిర్వాహకులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. గైడ్ ఉపాధ్యాయుడు కుమారస్వామిని పాఠశాల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ దినేష్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్మయి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని భక్త మార్క ండేయ దేవాలయంలో మార్కం డేయ జయంతి వేడుకలు పద్మశాలి సేవా సంఘం,యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భ ంగా ఆలయ అర్చకులు మార్కండేయ జయంతి వేడుకలు వేదమంత్రోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు ఆడెపు నర్సయ్య,కార్యదర్శి కడకుంట్ల నరేష్,సామల సతీష్, లక్ష్మీనారాయణ,చిలువేరి నరసయ్య, గూడూరు పోట్టయ్య, దాసరి గంగాధర్,సామల రాజేశం,పంతులు మల్లికార్జున్,వాడ పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల కష్టాలు చూడలేక క్లాత్ ఫోల్డింగ్ మెషీన్ తయారు చేసిన కుమారుడు

**సూర్య సిరిసిల్ల టౌన్**

పవర్ లూమ్ లపై ఉత్పత్తి అయ్యే క్లాత్ ఫోల్డింగ్ లో తల్లిదండ్రులు జ్ఞానేశ్వర్, రూప ఇబ్బందులు చూడలేక పవర్ లూమ్ క్లాత్ ఫోల్డింగ్ మెషీన్ తయారు చేశాడు సిరిసిల్ల శివ నగర్ లోని కుసుమ రామయ్య బాలుర స్కూల్ పదో తరగతి విద్యార్థి జక్కని హేమంత్. సిరిసిల్ల పట్టణం గణేష్ నగర్ కు చెందిన జక్కని జ్ఞానేశ్వర్, రూప కొడుకు హేమంత్ పదో తరగతి చదువు తున్నాడు. నిత్యం తన ఇంట్లో పవర్ లూమ్ లపై ఉత్పత్తి అయిన బట్టలను మడత పెట్టేందుకు తన తల్లిదండ్రులు, సమీపంలోని కార్మికులు ఇబ్బంది పడుతున్నది చూసాడు. గంటల తరబడి బట్టను మడత పెడుతూ కాళ్లు, నడుము నొప్పులతో బాధపడే వారిని చూసి కన్నీటి పర్యంత మయ్యాడు. వారి కష్టాలను ఎలాగైనా దూరం చేయాలని ఎన్నో రోజులు ఆలోచించాడు. దీనిపై తన స్కూల్ లోని ఉపాధ్యాయులతో మాట్లాడాడు. వారి సలహాలు, సూచనల మేరకు దాదాపు రెండు నెలల పాటు కష్టపడి రూ. రెండు వేలతో పవర్ లూమ్ క్లాత్ ఫోల్డింగ్ మెషీన్ ను చక్రాలు, చైన్స్, మోటార్, సెన్సార్ ను ఉపయోగించి



తయారు చేశాడు. బట్టలు మడత పెట్టేందుకు గంట సమయం పడుతుండగా,ఈ యంత్రం సాయంతో కేవలం 10 నిమిషాల వ్యవధిలో పూర్తి చేయవచ్చని హేమంత్ చెప్పాడు.10వ తరగతి విద్యార్థి జక్కని హేమంత్ నేత కార్మికులకు ఉపయోగపడే పవర్ లూమ్ క్లాత్ ఫోల్డింగ్ మిషన్ ను తయారు చేసినందుకు కలెక్టర్ అనురాగ్ జయంతి అభినందించారు.విద్యార్థి ఎగ్జిబిట్ విషయాన్ని కలెక్టర్ దృష్టికి డిపీఆర్ఓ దశరథం ఆదివారం తీసుకెళ్లారు. దీంతో సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయం ఆవరణలో హేమంత్ ఎగ్జిబిట్ ను ఏర్పాటు చేయగా, కలెక్టర్ పరిశీలించారు.దాని వినియోగం గురించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు.ఈ ఎగ్జిబిట్ ని టీ వర్క్స్ హైదరాబాద్ కి పంపించి పేటెంట్ కోసం ప్రయత్నం చేద్దామని కలెక్టర్ పేర్కొన్నారు. తయారు చేయడానికి సహకరించిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. నిరుపేద కుటుంబంలో ఉన్న హేమంత్ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని,వారి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.హేమంత్ తండ్రి జ్ఞానేశ్వర్ కరోనాకాలంలో చనిపోవడం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని తల్లి నేత కార్మికురాలిగా పనిచేస్తూ పిల్లలను చదివించడం చాలా ఇబ్బందిగా ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, విద్యార్థుల చదువుల బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. హేమంత్, ఎగ్జిబిట్, గైడ్ టీచర్ పాకాల శంకర్ గౌడ్ ను టీ వర్క్స్ తీసుకెళ్లడానికి ఏర్పాట్లు చేయాలని జిల్లా విద్యాధికారి రమేష్ ను ఆదేశించారు. హేమంత్ తయారు చేసిన ఎగ్జిబిట్ ను చూసి స్పందించి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేసిన కలెక్టర్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి,టెక్స్టైల్ ఏడీ సాగర్,జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ప్రధానో పాధ్యాయుడు మోతిలాల్, సైన్స్ ఉపాధ్యాయులు సరిత,శ్రీహరి, రజిత,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# హై రెజల్యూషన్ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి....

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రతి పెట్రోల్ బంక్ నందు హై రెజల్యూషన్ కలిగిన సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని,ప్లాస్టిక్ బాటిల్స్ లేదా క్యాన్లలో పెట్రోల్ పోయుటకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిధిలో ఉన్న పెట్రోల్ బంక్ యజమానులు, నిర్వహకులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ఎస్పీ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు సందర్భాల్లో ప్లాస్టిక్ బాటల్స్ లేదా క్యాన్ లలో పెట్రోల్ కొనుక్కొని కొంతమంది నేరస్తులు పలురకాల నేరాలకు పాల్పడుతున్నార ని,జిల్లాలో గల పెట్రోల్ బంక్ యజమానులు ఎవరు కూడా పెట్రోలియం యాక్ట్ 2002 ప్రకారం పెట్రోల్ ను ప్లాస్టిక్ బాటల్స్ లేదా క్యాన్ లలో పోయావద్దని సూచించారు. ఎవరైనా పై చట్టాన్ని ఉల్లంగించి,బాటల్స్ లేదా క్యాన్ లలో పెట్రోల్ పోసినట్లైతే అట్టి పెట్రోల్ బంక్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు పెట్రోల్ బంక్ లైసెన్స్ రద్దుకు సిఫారసు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.పెట్రోల్ బంక్ లకు నిత్యం వాహనదారులు పెట్రోల్ నిమిత్తం ఎక్కువ సంఖ్యలో వస్తుంటారని అందువలన పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ కింద జిల్లాలో ఉన్న ప్రతి పెట్రోల్ బంక్ లలో హై రెజల్యూషన్,నైట్ విజన్ కలిగిన సి.సి.టి.వి. కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తద్వారా నేరాలను నియత్రించవ చ్చని,నేరస్తులను,ఏదైనా ప్రమాదాలు,సంఘటనలు జరిగినా త్వరగా గుర్తించవచ్చన్నారు.పెట్రోల్ బంక్ లలో ఫైర్ సేఫ్టీ కి సంబంధించిన నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు.కార్యక్రమంలో డిఎస్పీ లు ఉదయ్ రెడ్డి,నాగేంద్రచరి,టౌన్ సి.ఐ రఘుపతి,జిల్లాలోని పెట్రోల్ బంక్ యజమానులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ మార్కండేయ జయంతి వేడుకలు..

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీ మార్కండేయ మహాఋషి జయంతి వేడుకలు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహి ంచారు. శ్రీ మార్కండేయ మహాఋషి జయంతి పురస్కరించుకొని దేవాల యాన్ని మామిడి, అరటి ఆకులతో అత్యంత సుందరంగా అలంకరించారు. ఆలయంలో ఉదయం నుండే అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈయేడు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశామని, స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికి అంది సుఖసంతోషాల తో ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. వేడుకల్లో పాల్గొనే భక్తులకు అన్నదాన కార్యక్రమము ఏర్పాటు చేశామని పద్మశాలి సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



# బిసిలకి బడ్జెట్ లో మొండిచేయి

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో బిసిలకు మొండి చెయ్యి చూపెట్టాం ని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆ ర్డినేటర్ కంచర్ల రవి గౌడ్ విమర్శించారు. బిసీలు అంటే సిఎం రేవంత్ రెడ్డికి చులకన భావం ఉందని,ఈ బడ్జెట్ సమావేశంలో 8 వేల కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు.రాష్ట్రంలో 60శాతం వున్న బిసీలకు బడ్జెట్ లో 3.4 శాతం మాత్రమే కేటాయించడం బాధాకరమని అన్నారు. అప్పటి పిసీసీ అధ్యక్షులు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహాత్మా జ్యోతిభాపులే పేరుతో బిసీ సబ్ ప్లాన్ తీసుకొస్తామని,ప్రతి ఆర్థిక సంవత్సరానికి 20 వేల కోట్లు కేటాయిస్తామని,బిసీ సబ్ ప్లాన్ తీసుకొ స్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్నారని అన్నారు.ఈ బడ్జెట్ లో మాత్రం మొండి చెయ్యి చూపారని అన్నారు.బడ్జెట్ లో ప్రవేశ పెట్టిన 8 వేల కోట్లతో బిసిలకు స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్, సంక్షేమ పథకాలకి 3400 కోట్ల బకాయిలు ఉన్నా యని,కొద్దిపాటి నిధులతో బిసీల అభివృద్ధి ఎలా సాధ్యమని అన్నారు. ముఖ్యమంత్రికి బిసీల పైన సవతి తల్లి ప్రేమ చూపించినట్టు ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్,నవీన్,సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు రుద్రవెని సుజిత్ కుమార్, తంగల్లపల్లి మండల అధ్యక్షులు గౌరు రాకేష్,నవీన్,శ్రీకాంత్,సిద్ధు, ప్రణయ్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీవితం పై విరక్తి చెంది మహిళ ఆత్మహత్య

**సూర్య ముస్తాబాద్**



జీవితం పై విరక్తి చెంది మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తెర్లుమద్ది గ్రామానికి చెందిన పల్లె రమ40 సం అనునామే తన కుమారుడు అయిన పల్లె నిఖిల్ కి ఉద్యోగం రాలేదని మనస్థాపానికి గురై శనివారం రాత్రి పురుగుల మందు సేవించడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన పీపుల్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమంగా ఉండటంతోఎల్లారెడ్డి పేట లోని అశ్విని ఆసుపత్రికి తరలించి అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం చనిపోయింది.మృతురాలి కుమారుడు నిఖిల్ ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బదిలీపై వెళ్తున్న ఎంపీడీఓకు సన్మానం

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల ఎంపీడీఓగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న మాలోత్ శంకర్ కు రుద్రంగి ఎంపీఓ సుధాకర్, మండల పరిషత్ అధికారులు, ఈజీఎస్ సిబ్బంది, కార్యదర్శులు సోమవారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన నుండి అందరితో కలిసి మెలిసి ఉంటూ ఎంపీడీఓ మాలోత్ శంకర్ మండల అభివృద్ధికి కృషి చేశారని మండల పరిషత్ అధికారులు కొనియాడారు. ఆయన పనిచేసిన చోటల్లో విధి నిర్వహణ బాధ్యత లను తప్పకుండా అమలు చేసేవారని అన్నారు. ఆయన బదిలీపై వెళ్లడం తమ బాధ కలిగిస్తున్న ఉద్యోగరీత్యా బదిలీపై వెళ్లడం తప్పదన్నారు.



సూర్య
రాజన్న సిరిసిల్ల

# ఉద్యోగులు మానసిక ఉల్లాసం కొరకు క్రీడల్లో పాల్గొనాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసిషన్ ఆధ్వర్యంలో బ్యాంకర్స్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్ కు ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి పాల్గొన్నారు.బ్యాంకర్స్ ప్రీమియర్ లీగ్ టోర్నమెం టులో మొదటి విజేతగా నిలిచిన యూనియన్ బ్యాంక్ జట్టుకు ట్రోఫీతో పాటు రూ.5,000 నగదునును,రన్నరప్ జట్టుకు ట్రోపితో పాటు రూ.2,500 నగదు బహుమతులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ మాట్లాడుతూ బ్యాంకర్స్ ఉద్యోగ బాధ్యతలే కాకుండా మానసిక ఉల్లాసం కొరకు ఆటలు ఆడాలని అన్నారు.యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని,ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఉన్నారు. యువత గంజాయి,మద్యం,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,తల్లితండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయవద్దని కోరారు. క్రీడలతో శారీరక దేహదారుద్యంతో పాటు మానసి క ఉల్లాసం కలుగుతుందని అన్నారు.ఆటల్లో గెలుపు ఓటములు సహజమని,స్నేహ పూరిత భావంతో క్రీడాకారులు మెదలాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ గంట్యాల శ్రీనివాస్, ఆటగాళ్ళు పాల్గొన్నారు.

# పాఠశాలలను సందర్శించిన మానటరింగ్ బృందం

**సూర్య బోయిన్ పల్లి**



బోయిన పల్లి మండలంలోని విలాసాగర్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం కొదురుపాక , కేజిబి ,బోయిన్ పల్లి ,వెంకట్రావు పల్లే, నరసింగపూర్ తదితర ప్రభుత్వ పాఠశాలలో పాఠశాలలను మానిటరింగ్ బృందం సందర్శించింది ఈ బృందం ఆయా పాఠశాలలోని అంతర్గత మూల్యాంకనం సంబంధించిన రికార్డులను పరీక్ష పత్రాలను పరిశీలించారు బృందం అనుమతితో 10వ తరగతి విద్యార్థులకు ఇంటర్నల్ 20 మార్కులు ఆన్లైన్ లో నమోదు చేయనున్నారు ఈ బృందంలో ఫిజికల్ సైన్స్,తెలుగు ఉపాధ్యాయులు ఎం రాజిరెడ్డి, పి మోహనకృష్ణ తదితరులున్నారు

# రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో రహీంఖాన్ పేట మోడల్ విద్యార్థినిలు

**సూర్య. ఇల్లంతకుంట**



ఆదివారం హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా తరుపున రహీంఖాన్ పేట మోడల్ పదవ తరగతి చదువుతున్న కుక్కల పర్ణిక, గాదె పావని లు గెలుపొందారు. జిల్లా స్థాయి లో నిర్వహించడంతో గెలుపొందిన ఇరువురు విద్యార్థినిలు రాష్ట్ర స్థాయిలో పాల్గొనేందుకు ఎంపికై రాష్ట్ర స్థాయి లో కుడా ప్రతిభ కనబర్చి విజయం సాధించడం పట్ల సోమవారం పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్ మధుకర్,ఉపాధ్యాయ బృందం అభినందించారు. విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రూప్ 4లో స్టేట్ 142 ర్యాంకు సాధించిన నిఖిల్ రెడ్డి కి సన్మానం.

**సూర్య.ఇల్లంతకుంట**



మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన కరేద నిఖిల్ రెడ్డి గ్రూప్ 4 లో స్టేట్ లో 142 వ ర్యాంక్ రాజన్నసిరిసిల్ల జిల్లాలో 4వ ర్యాంక్ సాధించడం పట్ల పెద్దలింగాపూర్ ఎంపిటిసి కరేద స్వప్న కరుణాకర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసులవెంకట్ లు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ల్యాగల సంపత్,పసుల కేశవులు,జంగిటి మోహన్, గన్నారం లచ్చయ్య,బండారి రవి,దుమాల శ్రీనివాస్, పయ్యావుల చిన్న కనకయ్య లున్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో ఆర్మడ్ రిజర్వ్ పాత్ర కీలకం

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖలో ఆర్మడ్ రిజర్వ్ విభాగం పాత్ర చాలా కీలకం అని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.సాయుధ దళాల వార్షిక పునర్ ఉచ్చరణ ముగింపు కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ హెడ్ క్వాటర్స్ నందు సాయుధ ధళ పోలీసుల సమీకరణ కవాతు మొబిలైజేషన్ పెరేడు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరై సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సమీకరణ కవాతు ప్రతి సంవత్సరంలాగే ఈసారి కూడా సాయుధ దళ పోలీసులకు రెండు వారాలు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఆర్మ్ డ్ రిజర్వ్, సాయుధ దళాలు యాన్యువల్ మొబిలైజేషన్ శిక్షణలో ఆర్మ్స్ డ్రిల్,లాఠీ డ్రిల్,ఫుట్ డ్రిల్,సెర్మొనల్ డ్రిల్,గార్డ్ మౌంటింగ్, మాబ్ఆపరేషన్, ఫైరింగ్, నాకబంది, పికెట్స్, విఐపి బందోబస్త్ డ్యూటీస్, ప్రిసనర్,క్యాష్ ఎస్కార్ట్స్, లా అండ్ ఆర్డర్ వంటి అంశాలపై శిక్షణనిచ్చామన్నారు. పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతాయుతమైనదని మారుతున్న పరిస్థితుల క్రమంలో సాయుధ దళ సిబ్బంది సైతం శాంతి భద్రతల పరిరక్షణ,బందోబస్తు విధులలో కీలక పాత్ర వహిస్తున్నారని చెప్పారు.పోలీసులు తమ వృత్తి నైపుణ్యాలను మర్చిపోకుండా ఎప్పటికప్పుడు గుర్తు చేసుకుంటూ, శారీరక దారుఢ్యం సక్రమంగా ఉండేలా చూసుకోవడానికి ఈ మోబిలైజేషన్ ఎంతో ఉపయోగ పడుతుందని చెప్పారు.వార్షిక మొబైలైజేషన్‌లో భాగంగా అధికారులకు,సిబ్బందికి నిర్వహించిన ఫైరింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ లు ఉదయ్ రెడ్డి, నాగేంద్రచరి, రవికుమార్, సి.ఐలు అనిల్ కుమార్, ఆర్.ఐ లు యాదగిరి,మాధుకర్, రమేష్, ఎస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# అర్జీలకు పరిష్కారం చూపాలి

**- కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రజావాణి అర్జీలకు పరిష్కారం చూపాలని కలెక్టర్ అనురాగ్ జయంతి జిల్లా అధికారులకు సూచించారు.నిర్ణీత గడువులోగా వినతులు పరిష్కరించాలని అన్నారు. సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజావాణికి సిరిసిల్లలోని బీ వై నగర్ కు చెందిన దివ్యాంగుడు కస్తూరి పోశేట్టి దరఖాస్తు ఇవ్వడానికి రావడంతో అది గమనించిన కలెక్టర్ అతడి వద్దకు వెళ్లి దరఖాస్తును స్వీకరించారు. అతని సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరిత గతిన పరిష్కరించాలని సూచించారు. ఈ ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు 22,జిల్లా ఎస్పీకి 4, డీఎంఅండ్హె చ్ఓ, డీఆర్డీఓ, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి 2 చొప్పున వివిధ శాఖలకు కలిపి మొత్తం 41 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, వేములవాడ ఆర్డీఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధికారులు అందరూ ప్రజావాణి కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 212 మంది నుండి అర్జీ లను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన కన్నం వెంకటయ్య సర్వే నెంబర్ 714 లోని తన భూమిని ఆక్రమించుకున్నారని దానిని ఇప్పించాలని, మంకొండూర్ మండలం ఊటూర్ గ్రామానికి చెందిన రాజయ్య పెన్షన్ మంజూరి కై, చొప్పదండి మండలం కేంద్రానికి చెందిన శారదా మరుగుదొడ్డి మంజూరు అయినది కానీ డబ్బులు ఇవ్వడం లేదని బెజ్జంకి మండలం తోటపల్లి గ్రామానికి చెందిన శంకరయ్య ఆటో ఫైనాన్స్ వారు డబ్బులు చెల్లించిప్పటికి తన ఆటో తీసుకోని వెళ్లారని దరఖాస్తు చేసుకోగ సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 212 ఫిర్యాదులను స్వీకరించగా అందులో పోలీస్ కమిషనర్ కార్యాలయానికి 7, కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 34, డిఇఓ కు 6, జిల్లా వ్యవసాయ అధికారి 3, ఆర్డిఓ కరీంనగర్ 18, కరీంనగర్ రూరల్ తహసీల్దార్ కార్యాలయానికి 11, కొత్తపల్లి తహసిల్దార్ కు 10 ఫిర్యాదులు రాగా మిగిలిన శాఖలన్నింటికి కలిసి 123p ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, ఆర్డిఓ మహేశ్వర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపీటీసీ సభ్యుడు

**సూర్య వేములవాడ**



వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ ఎంపీటీసీ సభ్యులు బీఆర్ఎస్‌కు చెందిన వనపర్తి దేవరాజ్ కాంగ్రెస్ లో చేరారు. సోమవారం హైదరాబాద్‌లో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

# రామగుండం పోలీస్ కమిషనర్‌గా శ్రీనివాసులు

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్ గా ఎం.శ్రీనివాసులు ను నియమిస్తూ సోమవారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా 12 మంది ఐపీఎస్ లు బదిలీ కాగా, శ్రీనివాసులు కు రామగుండం సిపిగా పోస్టింగ్ ఇచ్చారు. ఇదిలా ఉండగా జనవరి 3న రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఐపీఎస్ ల బదిలీల్లో రామగుండం సిపిగా ఎల్.ఎస్.చౌహన్ ను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడినప్పటికీ పలు రాజకీయ కారణాల నేపథ్యంలో ఆ ఉత్తర్వులను ప్రభుత్వం నిలిపివేసింది.

# పోలీసుల కస్టడీలో తోట శ్రీపతిరావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ లోని వివేకానందపురి కాలనీకి చెందిన అనుమండ్ల రవీందర్ యొక్క తీగలగుట్టపల్లిలోని రోడ్ నెంబర్ 16, కార్తికేయనగర్‌లో నిర్మాణంలో ఉన్న ఇంటి పిల్లర్లను కూల్చి అక్రమంగా భూకబ్జాకు పాల్పడ్డ నిందితుడు ఆర్టీఏ మెంబర్ తోట శ్రీపతిరావును ఈ నెల 06 వ తేదీ మంగళవారం అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరచగా గౌరవ కోర్టు నిందితుడిని 14 రోజుల రిమాండ్ విధించి, జైలుకు తరలించిన విషయం విధితమే. ఇదిలా ఉండగా జైలులో ఉన్న శ్రీపతిరావును, పై కేసుకు సంబంధించి మరింత కీలక సమాచారం సేకరించేందుకు కోర్టు ద్వారా, అనుమతి మేరకు సోమవారం ఉదయం 10.30 గంటల నుండి మంగళవారం మధ్యాహ్నం 3.00 గంటల వరకు కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ పోలీస్ కస్టడీకీ తీసుకున్నట్లు సమాచారం. విచారణలో భాగంగా పోలీస్ కస్టడీలోకి తీసుకున్న శ్రీపతిరావు కరీంనగర్ లోని ఇంట్లో సోదాలు జరిపినట్లు తెలిసింది. ఇట్టి సోదాల్లో నమోదైన కేసుకు సంబంధించిన పలు కీలక డాకుమెంట్లను లభించాయని వాటిని కరీంనగర్ రూరల్ పోలీసులు స్వాధీన పరుచుకున్నారని సమాచారం.

# ఆస్పత్రిలో ఎక్కడా కనిపించని డైటీషియన్

**- రోగుల పొట్ట కొడుతున్న డైట్ ఏజెన్సీ**

**సూర్య జిగిత్యాల అర్బన్**



స్థానిక జగిత్యాల పట్టణ పాత బస్టాండ్ లో గల సివిల్ ఆస్పత్రిలో పేషంట్ల ఆరోగ్య దృష్ట్యా బిపి షుగర్, లవణమాంధ్యం ఉన్నవారికి ప్రత్యేకంగా పోషక ఆహారం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఓ షుగర్ పేషెంట్ కు ఆహారం ఇచ్చే సమయంలో ఎలాంటి ప్రత్యేక ఆహార సూచనలను పాటించకుండా చేతికి వచ్చింది అదునుగా ఓ రెండు గరిటెల అన్నం, గరిటెడు సాంబారు, ఒక అరటిపండు, ఒక గుడ్డు ఇచ్చేస్తున్నారు. అతను షుగర్ పేషెంట్ అవడంతో తనకు ప్రత్యేక డైట్ ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆస్పత్రిలో ఉన్న రోగుల ఆరోగ్యం బాగుపడడానికి డైట్ అనేది ముఖ్య భూమిక పోషిస్తుందని, విషయం గమనించిన తోటి పేషెంట్ సంబంధిత వ్యక్తులు డైట్ సిబ్బందిని నిలదీయడంతో ఆ షుగర్ పేషెంట్‌కు ఓ రెండు చపాతీలు ఇచ్చారు. ఆసుపత్రిలో ఇన్ పేషెంట్‌గా ఉన్న రోగుల డైట్ ప్లాన్ చూసుకోవడానికి ఒక డైటీషియన్ నియమించబడి ఉంటారు. డైటీషియన్ అనే ఉద్యోగిని చూసిన పాపాన పోలేదని పేషంట్ తరపు బాధితులు ఆరోపిస్తున్నారు. నియమ నిబంధనల ప్రకారం రోజుకో రకం అల్పాహారం అందించాల్సి ఉండగా తక్కువ ధరకే లభ్యమయ్యే ఆహారము ముడి సరుకులతో తూ తూ మంత్రం గా కొనసాగి స్తున్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే గతంలో వర్కర్ల జీతాలకు కోతలు పెడుతున్నారని ఆరోపణలు ఉన్న మ్యాన్ పవర్ సప్లై ఏజెన్సీ యజమాని, డైట్ ఏజెన్సీ యజమాని ఒకడే కావడం గమనార్హం. అటు వర్కర్ల జీతాలకు కోతలు పెడుతూ ఇటు పేషంట్ల కు సరైన డైట్ అందించక వారి నోళ్లు కొడుతూ డబ్బులు సొమ్ము చేసుకుంటున్నాడని విషయం తెలిసిన ప్రజలు ,రోగి తరపు బంధువులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా జగిత్యాల జిల్లా ప్రజల ఆరోగ్య దృష్ట్యా డైట్ ప్లాన్ నిర్వహించే డైటీషియన్ ను విధులు సరిగా నిర్వర్తించి డైట్ ప్లాన్ ప్రకారం రోగులకు పోషక ఆహారాన్ని అందించాలని, రోగుల పొట్టలు కొడుతున్న డైట్ ఏజెన్సీ యజవానిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కలెక్టర్‌ను కోరుతున్నారు.





# ఉచిత ఉపాధి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి

## -జీఎంలు కొప్పుల వెంకటేశ్వర్లు, నలజాల రాధాకృష్ణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ద్వారా అందించే ఉచిత ఉపాధి శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ఆర్జీ-3 ఇంఛార్జి జీఎం నలజాల రాధాకృష్ణ అన్నారు. సింగరేణి సంస్థ సామాజిక బాధ్యత కింద సి.ఎస్.ఆర్ నిధులతో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి మగ్గం డిజైనింగ్ మరియు టెక్స్ టైల్ ఫ్యాబ్రిక్ డైయింగ్ ఉచిత ఉపాధి శిక్షణ తరగతులను సోమవారం స్థానిక ఎంవిటిసి నందు నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపిఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ఇంచార్జ్ ఆర్జీ-3 జీఎం నలజాల రాధాకృష్ణ లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు రూ.7.32 లక్షల



రూపాయల నిధులతో ప్రభావిత గ్రామాల యువతి, యువకులకు మగ్గం, టెక్స్ టైల్ డైయింగ్, కూరగాయల మరియు పండ్లకు సంబంధించిన ఆర్గానిక్ కల్టివేషన్, చిల్లి మరియు టర్మరిక్ గ్రైండింగ్ మిషన్స్ విభాగాల్లో ఉచితంగా ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మగ్గం వర్క్ డిజైనింగ్ కి చాలా ప్రాముఖ్యత ఉందని, కావున ఈ తరగతులను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా బలపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శిక్షణకు హాజరయ్యే మహిళలకు మగ్గం వర్క్ డిజైనింగ్, టెక్స్ టైల్ డైయింగ్ కు సంబంధించిన వివిధ రకాల పరికరాలను అందజేశారు. సింగరేణి సంస్థ వివిధ నిధులతో పరిసర ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా ఎన్నో రకాల పర్యావరణహిత, సామాజిక మరియు ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం డి.బైద్య, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి.రెడ్డి, ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఫైనాన్స్ ఏజీఎం పి. శ్రీనివాసులు, కృషి విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపల్, కోఆర్డినేటర్ అమనగంటి శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఎంవిటీసీ మేనేజర్ మల్లన్న, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గుర్రం శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ కలుపుగోలు మనిషి సీనియర్ పాత్రికేయుడు జబ్బర్ ఖాన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



అందరికీ కలుపుగోలు మనిషి సీనియర్ పాత్రికేయుడు జబ్బార్ ఖాన్ అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముసుకుల సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం కమాన్ పూర్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల జబ్బర్ ఖాన్ కు రాష్ట్ర స్థాయి ఉత్తమ విలేకరి అవార్డు ను ప్రముఖ డాన్స్ మాస్టర్ పులిపాక దేవా ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమాన్ పూర్ మండలం తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సుపరిచితమైన వ్యక్తి జబ్బార్ ఖాన్ అని అన్నారు. ఆయన గత 30 సంవత్సరాలుగా పత్రిక రంగంలో ఉంటూ వివిధ వార్తలను పార్టీలకు అతీతంగా రాయడం జరిగిందని అన్నారు. అటువంటి వ్యక్తికి అవార్డు రావడం హర్షనీయమని పేర్కొన్నారు. జబ్బర్ ఖాన్ కు మరిన్ని అవార్డులు రావాలని మనసారా కోరుకుంటున్నామని అన్నారు. పాత్రికేయ వృత్తిని నమ్ముకుని జీవితాంతం వివిధ పత్రికల్లో వార్తలు ప్రచారని అన్నారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా కలుపుగోలు మనిషి జబ్బార్ ఖాన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్, ఎంపీటీసీ శివ శంకరయ్య, సాగి శ్రీధర్ రావు, ఇనగంటి రామ్ మోహన్ రావు, బండారి ప్రసాద్, ఆడెపు రమేష్, అభ్యంగుల కొమురయ్య, పిడుగు శంకర్, బొజ్జ సతీష్, చొప్పరి శేఖర్, కుక్క రవి, ఇరుగురాళ్ల శేఖర్, భద్రపు శంకర్, గుమ్మడి సతీష్, జంగిలి కుమార్, చాట్ల రాయమల్లు, ఇరుగు రాళ్ల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగ మార్కండేయ జయంతి వేడుకలు

**సూర్య గొల్లపల్లి**



గొల్లపల్లి మండలంలోని గొల్లపెల్లి, రంగ దాముని పల్లి, శ్రీరాములపల్లె, వెనుగు మట్ల, లొత్తునూర్ ల లొని మార్కండేయ మహర్ని అలయాలలొ సోమవారం మార్కండేయ జయంతి వేడుకలు ఘన ంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో కుంకుమ పూజలు, అబిషేకంతొ పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు చందోలి, రాపల్లె, రాఘవపట్న గ్రామాలలో మార్కండేయ జయంతి ఉత్సవాలను నిర్వహి ంచారు ఈ సందర్భంగా అధ్యక్షులు చౌటపెల్లి తిరుపతి మాట్లాడుతూ పద్మశాలీల అరాద్య దైవం మార్కండేయుని జయంతి ని ప్రతి ఒక్క వ్యక్తి భక్తి శద్దలతొ నిర్వహిస్తారని 11 రొజులు శివమార్కండేయ దీక్షలు తీసుకుని జయంతి తొ విరమిస్తారన్నారు. ఈ కార్యక్రమం లొ అలిశెట్టి రవిందర్, అలిశేట్టి రమేష్, కొక్కుల భూమయ్య, స్వర్గం లక్ష్మీనారాయణ, అసమ్ గంగాదర్,కొప్పు గంగాదర్, తిరుపతి, అందె తిరుపతి, అందె లక్ష్మన్,అంకమ్ లక్ష్మి నారాయణ ,అంకమ్ భూమయ్య, సామల వీరాస్వామి, గూడూరి రాజన్న,దర్మపురి మల్లెశమ్, బట్టల తిరుపతి,అడెపు నరేష్, అంకమ్ సురెష్, జనార్దన్, మారుతి, ఏనగందుల శంకర్ జడల సమ్మయ్య,అనుమల్ల వెంకటేశమ్,అంకమ్ రాజన్న, గుండేటి సత్తన్న,అడెపు సంజీవ్ పాల్గొన్నారు

## పిచ్చి కుక్కల దాడిలో ఆరుగురికి తీవ్ర గాయాలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లి గ్రామంలో సోమవారం వీధి కుక్కలు దాడి చేయడంతో ఆరుగురికి తీవ్ర గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో గత కొంత కాలంగా వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ప్రజలు, పిల్లలు బయటకు రావడానికి భయపడుతున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోగలరని ప్రజలు కోరుతున్నారు.

## డా.బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డును అందుకున్న జాన గోపి

**సూర్య,రాయికల్**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డ్ 2014 సంవత్సరమునకు గాను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వార్డ్ మెంబర్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు డా.బిఆర్ అంబేద్కర్ సంఘం జగిత్యాల జిల్లా నాయకులు అందుకున్నారు. ఫిబ్రవరి 11వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ లోని తిరుపతిలో జరిగిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 7 వ నేషనల్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ (బిఎస్ఏ) జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి డా.యు. సుబ్రహ్మణ్యన్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ అండ్ మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి యేట ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు కవులకు,రచయితలకు,స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలియజేశారు.సౌత్ ఇండియాలోని 6 రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ,తమిళనాడు,కేరళ,కర్ణాటక అండ్ పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కు హాజరైనారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ సెక్రెటరీ జి విష్ణువర్ధన్,కమిటీ సభ్యులు ఎం ఎం గౌతమ్,భాగ్య వెంకటేశం,తాటి కంటి ఐలయ్య,వంగ కుమారస్వామి,తాళ్ల పెల్లి సురేందర్ గౌడ్,వై. రవీంద్ర ప్రసాద్,ముక్కెర సంపత్ కుమార్,అవార్డు కమిటీ మెంబర్ తాళ్లపల్లి సురేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ మాదిగ యువజన సంఘం అధ్యక్షుడి గా రాజేష్ ఎన్నిక

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ మాదిగయువజన సంఘం ఎన్నికలు నిర్వహించగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడి గా ఇద్దరు పోటి చేశారు. శనిగరపు రాజేష్ తన సమీప ప్రత్యర్థి పై 42 ఓట్ల మెజారిటీతో గెలుపొందారని అంబేద్కర్ మాదిగ సంఘం ఎన్నికల కమిటీ సభ్యులు తెలిపారు. అంబేద్కర్ మాదిగ యువజన సంఘం నిర్వహించిన ఎన్నికలలో ఉపాధ్యక్షుడిగా శనిగరపు నరేష్,ప్రధాన కార్యదర్శి గా మోర్తాడ్ రాజశేఖర్,కోశాధికారిగా చిట్యాల ప్రభాకర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని వీరి పదవి ప్రమాణ స్వీకారం ఆదివారం నిర్వహించనున్నట్టు అంబేద్కర్ మాదిగ యువజన సంఘం ఎన్నికల కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు.

**జాంబవంత మాదిగ సంక్షేమ సంఘం....**

పట్టణంలోని జాంబ వంత మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్ష ఎన్నికలు సోమవారం నిర్వహించారు .ఎన్నికలలో అధ్యక్షునిగా మారం పెల్లి నరసయ్య, ఉపాధ్యక్షులుగా బోలెగంగాధర్ ,ప్రధాన కార్యదర్శిగా బొల్లి వినోద్ కుమార్ ,సహాయ కార్యదర్శిగా బొల్లి శంకర్, క్యాషియర్ గా వంక నరసయ్య ,సభ్యులుగా బలవంతుల గంగ నరసయ్య, వంక గంగాధర్ లో ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సతీష్

**సూర్య గొల్లపల్లి**



గొల్లపల్లి మండల ఎస్సైగా సి హెచ్ సతీష్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరిం చాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు ఉంటాయాని హెచ్చరించారు.

## స్కూల్ ఆవరణలో పాము భయాందోళనలో విద్యార్థులు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం కనగర్తి ప్రాథమిక పాఠశాల ఆవరణలోకి సోమవారం నాగుపాము రావడంతో విద్యార్థులు భయాందోళన గురయ్యారు. పాము స్కూలోని ఓ చెట్టు పాదులో ఉండగా గమనించిన విద్యార్థులు ఒక్కసారిగా హడలిపోయారు.స్కూల్ హెచ్ఎం స్పందించి పల్లిమక్త స్కూల్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు కపిల్ల నరేష్ కు సమాచారం అందించగా పామును పట్టుకొని డబ్బాలో తీసుకెళ్ళి అటవీ ప్రాంతంలో వదిలేశారు.

## మల్యాల ఎస్ఐగా అబ్దుల్ రహీం బాధ్యతలు స్వీకరణ

**సూర్య మల్యాల**



మల్యాల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా అబ్దుల్ రహీం సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ మండలంలోని శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు పోలీస్ సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. జగిత్యాల టౌన్ లో పనిచేస్తూ అబ్దుల్ రహీం మల్యాల పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై తీగల అశోక్ డిస్టిక్ స్పెషల్ బ్రాంచ్ జగిత్యాల కు బదిలీ పై వెళ్లారు.

## బిజెపి ఆధ్వర్యంలో చలో గావ్ చలో బస్తి కార్యక్రమం

**సూర్య,కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో చలో గావ్ చలో బస్తీ కార్యక్రమం సోమవారం సీనియర్ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు సుధవేని మహేష్ ,కౌన్సిలర్ మాడవేని నరేష్, జిల్లా అధికార ప్రతినిధి కస్తూరి లక్ష్మీ నారాయణ అధ్వర్యంలో 11 మరియు 12 వార్డులలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను వివరించి,రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మరొక్కసారి బీజేపీ కి అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు మ్యాకల గణేష్ ,అందుర్తి రమేష్, కొండ్ర నరహరి, అభి, ఆదిపెల్లి మహేష్,మిట్టపెల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఎంపీడీవోను సన్మానించిన తాజా మాజీ సర్పంచులు

**సూర్య బోయినపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల ఎంపీడీవో నల్ల రాజేందర్ రెడ్డి జగిత్యాల జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని మాజీ సర్పంచులు ప్రజా ప్రతినిధులు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో శాలువాతో సన్మానించి ఆయనకు వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలములో అన్ని గ్రామాల ప్రజలు చాలా సహకరించాలని వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ తప్పనిసరి అని నాకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు , ప్రజలకు, సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తాజా మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇటుకబట్టి లో సమస్యలు ఉంటే 100కు డయల్ చేయాలి

### - సిఐ కృష్ణ

**సూర్య -పెద్దపెల్లి రూరల్**

ఇటుక బట్టీల్లో వలస కార్మికులకు ఎలాంటి సమస్యలను 100కు డయల్ చేయాలని సి ఐ కృష్ణ అన్నారు. మండలంలోని గౌరెడ్డిపేటలోని ఎమ్ ఎస్ ఆర్ ఇటుక బట్టీలో ఒరిస్సా కార్మికులు అస్వస్థకు గురి కావడంతో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ ఒరిస్సా కార్మికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉడికించిన ఆహార పదార్థాలు తీసుకోవాలని, గోరువెచ్చని నీరు త్రాగాలని సూచించారు. ఇప్పటికే 36 మంది అస్వస్థకు గురి కావడంతో కరీంనగర్ ప్రైవేటు ఆసుపత్రిలో 13 మంది, హైదరాబాద్ కు ఒకరు, 16 మంది చెలిమెడ ఆసుపత్రిలో మెరుగైన వైద్య అందిస్తున్నట్లు తెలిపారు. ఇటుక బట్టి యజమానులు కార్మికులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు . ఈ సంఘటనపై 174 క్రింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట ఎస్సై సులువ వెంకటేష్ , ఇంచార్జ్ అసిస్టెంట్ లేబర్ అధికారి రామ్మోహన్ ఇతర అధికారులు ఉన్నారు.



# వైజ్ఞానిక చైతన్యానికి స్ఫూర్తినిచ్చిన గురువు ఆది నారాయణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జన విజ్ఞాన వేదిక తెలంగాణ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఇటీవల మరణించిన ప్రొఫెసర్, జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర బాధ్యులు ఎం.ఆది నారాయణకి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు సి. రామరాజు మాట్లాడుతూ వైజ్ఞానిక అభివృద్ధికి తపన పడే వ్యక్తి, సామాజిక రుగ్మతల నిర్మూలనకు సైన్సే అస్త్రంగా ముందుకు నడిచిన వ్యక్తి గురువు. శాస్త్రీయ దృక్పథానికి బాల్యమే మూలం కావాలని ముందుకు నడిచిన ఆచార్యుడు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర పూర్వ



అధ్యక్షుడు ముంద్ర ఆదినారాయణ మృతి వైజ్ఞానిక సమాజానికి తీరనిలోటని పేర్కొన్నారు. అనంతరం జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి సంపతి రమేష్ మాట్లాడుతూ తుదిశ్వాస వరకు జన విజ్ఞాన వేదిక కార్యక్రమాలలో పాల్గొనడం వారి నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు. శాస్త్రీయ సమాజ నిర్మాణానికి తపన పడిన ప్రొఫెసర్ ఆదినారాయణ ఒక వైజ్ఞానిక గురువు. అంతిమ శ్వాస వరకు శాస్త్రీ ప్రచార ఉద్యమానికి తన సమయాన్ని ఇచ్చి మనందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడుస్తూ శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలి. తన ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకువెళ్లడమే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా జిల్లా అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొడుముంజ శంకర్, జిల్లా బాధ్యులు వంతడుపుల అంజనేయులు, ఎన్ .దేవేందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## మార్కండేయ జయంతి సందర్భంగా పద్మశాలి ఉత్తమ ఉద్యోగులకు ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

పద్మశాలీయుల ఆరాధ్య దైవం మార్కండేయ జయ ంతి సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్త మ ఉద్యోగిగా ఎన్నికై సన్మానం పొందిన మరియు విశిష్ట సేవలకు ప్రశంసాపత్రాలను అందుకున్న పలు శాఖలు, సంస్థలో పనిచేస్తున్న పద్మశాలి ఉద్యోగులను తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య ఆధ్వర్యంలో గోదావరిఖని మార్కండేయ కాలనీ లోని ఆడెపు శారద నిలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ సి.హెచ్.పి లో కన్వేయర్ ఆపరేటర్ గా పనిచేస్తూ ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికై ఆర్జీ-3 జీఎం చే సన్మానించబడిన ఈగ చంద్రయ్య-మల్లేశ్వరి దంపతులను, అలాగే తమ శాఖలో విశిష్ట సేవలకు పాలనాధికారి చే ప్రశంసాపత్రాలు పొందిన పోలీస్ శాఖ ఏఎస్సై ఆడెపు శారద-సతీష్ దంపతులు, ఎన్టీపీసీ సంస్థ సబ్ ఇంజనీర్ కొలిపాక నగేష్, సబ్ ఆఫీసరు బండి శ్రీనివాస్, టీఎస్ ఆర్టీసీ గోదావరిఖని డిపో బస్సు డ్రైవర్ బండి శ్రీనివాస్, ఎన్టీపీసీ లో పనిచేసి పదవీ విరమణ పొందిన ప్రాథమిక సభ్యులు తాడికొండ శంకర్ లను చేనేత ఖాదీ కండువా కప్పి, మార్కండేయ దైవం ఫోటో జ్ఞాపికతో పాటు సన్మాన పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా అధ్యక్షులు సారయ్య మాట్లాడుతూ మార్కండేయ వంశీయులైన పద్మశాలీలందరు ఐక్యతగా ఉంటూ, అన్ని రంగాల్లో రాణించాలని, వందలు, వేల సంఖ్యలో పనిచేస్తున్న సంస్థ/శాఖలలో అత్యుత్తమ సేవలందించి మన పద్మశాలీయులు ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నికవ్వడం గర్వంగా ఉందని అన్నారు. మొదట మార్కండేయ ఫోటోకు పూలమాల తో పూజించి, జై మార్కండేయ స్మరణతో నినాదాలిచ్చిన ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, కోశాధికారి కొలిపాక నగేష్, ఉపాధ్యక్షులు తాటిపాముల రమేష్, ఆడెపు శారద, సహాయ కార్యదర్శి కన్నం తిరుపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గుడిమల్ల సత్యనారాయణ, తాటిపాముల దత్తాద్రి, బొద్దుల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు బండి శ్రీనివాస్, గట్టు రమేష్, ప్రాథమిక సభ్యులు తాడికొండ శంకర్, శివ, రామకృష్ణ, కేయస్ వాసు, స్వప్న, దీప్తి, రిషిత, తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల ఎస్ఐ అబ్దుల్ రహీంకు సన్మానం

**సూర్య మల్యాల**



మల్యాల ఎస్ఐగా అబ్దుల్ రహీం సోమ వారం మల్యాలపోలీస్ స్టేషన్ లో బాధ్యతల ను చేపట్టారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు ఎస్ఐ అబ్దు ల్ రహీం ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ మం డల యువజన అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి ,మాజీ యువజన మండల అధ్యక్షులు కంచర్ల లక్ష్మణ్ చారి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి ,నియోజక వర్గం యువజన ప్రధాన కార్యదర్శి రాజు రెడ్డి, మల్యాల పట్టణ అధ్యక్షులు కట్కం వినయ్, నక్క అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## నిరంతర సాధనతోనే క్రీడాకారులకు మంచి ఫలితాలు

**కబడ్డీ అసోసియేషన్ టౌన్ అధ్యక్షులు ప్రశాంత్ రావులి**

**సూర్య జగిత్యాల**

క్రీడాకారులు నిరంతర సాధన తోనే మంచి ఫలితాలు సాధిస్తారని కబడ్డీ అసోసియేషన్ జగిత్యాల పట్టణ అధ్యక్షులు, జగిత్యాల వర్తక సంఘం సంయుక్త కార్యదర్శి బోయిన్ పెల్లి ప్రశాంత్ రావు అన్నారు.సోమవారం జగిత్యాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ కోచింగ్ క్యాంప్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రావు మాట్లాడుతూ నిరంతర సాధన వల్లనే క్రీడాకారులు మంచి ఫలితాలు సాధిస్తారని కబడ్డీ కోచింగ్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆరే తిరుపతి మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఎదుగుదలకు, ఉపయోగపడు తుందన్నారు. జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని జిల్లాకు పెరు తీసుకురావలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల పిఈటీ రమ్య పాల్గొన్నారు.



## బీమారంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**సూర్య మేడిపల్లి/బీమారం**

ఎన్అర్ఈజీఎస్ గ్రాంట్ నుండి 5లక్షల నిధులతో బీమారం మండలకేంద్రంలోని పోచమ్మ వాడకు సీసీ రోడ్డు పనులను సోమవారం రోజు ప్రారంభించారు.వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సీసీ రోడ్డు పనులకు నిధులు మంజూరీ చేయించినందుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు పనులు ప్రారంభం కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రెసిడెంట్ భక్కురి నరేష్, నిర్వాహకులు చెక్కపెల్లీ సంజీవ్, వినయ్, మహేష్ గౌడ్, కొత్తపెల్లి రమేష్, రాజు, రాజమహమ్మద్, అమీర్, చెక్కపెల్లీ రఘు, శంకర్, రవి గౌడ్, ఆరే నర్సయ్య, రాజభోసు, రఫీ, యూత్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విశ్వనాధ్ ఎంపిక

**సూర్య, హుజురాబాద్ రూరల్**

రాష్ట్రస్థాయి ఇన్స్ స్పైర్ పోటీలకు హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలోని ఏకశిలలో 9వ తరగతి చదువుతున్న విశ్వనాథ్ అనే విద్యార్థి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సిహెచ్ దినేష్ రెడ్డి తెలిపారు. జనవరి చివరి వారంలో ఆన్ లైన్ లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో విద్యార్థి పాల్గొన్నాడనీ, ఆటోమేటిక్ సీడ్ డ్రయర్ అనే ప్రాజెక్టును తయారు చేశారు. అకాల వర్షాల వల్ల విత్తనాలను సంరక్షించుకునేందుకు ఈ ప్రాజెక్టు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. దీన్ని పరిశీలించిన నిర్వాహకులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. గైడ్ ఉపాధ్యాయుడు కుమారస్వామిని పాఠశాల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ దినేష్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కిరణ్మయి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



## రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీలకు ఎంపిక

**సూర్య, రాయికల్**

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జగిత్యాల లో జరిగిన జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీలలో రాయికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు లో 9వ తరగతి చదువుతున్న ఎం అంపి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు.రాష్ట్రస్థాయికి ఎంపికైన అంపిని, అంపిని ప్రోత్సహించిన సైన్స్ ఉపాధ్యాయులను ప్రధానోపాద్యులు శ్రీపతి రాఘవులు అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్ రవీందర్ మల్లేశం గంగ జమున సత్యనారాయణ వనజ జ్యోతి నాగరాజు శ్రావణ్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలు

**సూర్య బోయినిపల్లి**





బోయినిపల్లి మండలం దేశాయిపల్లి గ్రామం దగ్గర సాయంత్రం ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలు. స్థానికుల వివరాలు ప్రకారం మండ లంలోని నీలోజిపల్లి గ్రామానికి చెందిన కడుదుల నాగరాజు బోయినిపల్లి నుండి తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్నాడు. టీవీఎస్ ఎక్సెల్ గొర్ల కాపరైన సంబ బాలయ్య తన పనులు ముగించుకొని టీవీఎస్ ఎక్సెల్ పై తిరిగి విలసా గార్ గ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యంలో రెండు వాహనాలు ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా స్థానికుల సహాయంతో ఆసు పత్రికి తరలించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## భ్యార్య పై లైంగిక వేధింపులని వాట్సాప్‌లో వైరల్ !

**- విచారణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్**

**- రాఘవపూర్ విబిఐ ఇటుక బట్టిలో విచారణ**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి జిల్లా రాఘవ పూర్ గ్రామంలో వి బి ఐ ఇటుకబట్టిలో తన భార్యపై బట్టి నిర్వాహకులు లైంగిక వేధింపులకు గురి చేస్తున్నారని ఒరిస్సాలో ట్విట్టర్లో పోస్ట్ చేశారు. ట్విట్టర్ పోస్ట్ పై అక్కడి అధికారులు జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ కు సమాచారం అందించారు దీనితో కలెక్టర్ పోలీస్ శాఖతోపాటు పలు శాఖలకు విచారణకు ఆదేశించారు . అధికారులు సోమవారం వి బి ఐ బట్టీలో బాధితురాలతో మాట్లాడి విచారణ జరిపారు. డి ఎల్ పి ఓ అసిస్టెంట్ లేబర్ అధికారి ఐసిడిఎస్ సిడిపిఓ ఎల్పిపిఓ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. అధికారులు వెల్లడించిన వివరాల మేరకు వి బి ఐ బట్టీలో కొన్ని రోజులుగా రోహిత్, అతని భార్య వినోదిని తోపాటు రోహిత్ బాబాయ్ కూలీలుగా పనిచేస్తున్నారు. రోహిత్ బాబాయ్ కి ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో ఒరిస్సాలో దింపేందుకు వెళ్లాడు. నెల రోజులుగా తిరిగి రాలేదు. భార్య వినోదిని విబిఐ బట్టి లోనే ఉండిపోయింది. రోహిత్ బట్టి యజమాని నుండి 85 వేల రూపాయలు తీసుకున్నాడు. ఇక్కడికి వస్తే 85 వేల రూపాయలతో పాటు తను పనిచేయవలసి వస్తుందని పథకం వేసి ట్విట్టర్లో తన భార్యను లైంగిక వేధింపుల కు గురి చేస్తున్నారని పోస్ట్ చేశాడు. దీంతో అక్కడ ఎంజీవో ల ద్వారా వాట్సాప్ లో వైరల్ తో జిల్లా కలెక్టర్కు సమాచారం రావడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు విచారణ జరిపారు. మహిళా అధికారులతో బాధితురాలు వినోదిని నాకు ఎలాంటి హాని చేయలేదని వాంగ్మూలం ఇచ్చింది. దీంతో ఆమెను వెంటనే ఒరిస్సాకు పంపించారు. విచారణ జరిపిన వారిలో డిఎల్పిఓ వేణుగోపాల్, ఇన్చార్జి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రామ్మోహన్ , సిడిపిఓ కవిత ,ఎంపీ ఓ సుదర్శన్ ఉన్నారు.

